10-07-2023 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - తండ్రికి కుడి భుజముగా అయి, సేవ పట్ల అభిరుచిని ఉంచుతూ శ్రీమతముపై పూర్తి అటెన్షన్ ను ఇవ్వండి, వార్తాపత్రికల్లో ఏదైనా సేవ విషయము వెలువడితే దానిని చదివి సేవలో నిమగ్నమైపోండి"

ప్రశ్న:- తండ్రి పేరును పిల్లలైన మీరు ఎప్పుడు ప్రఖ్యాతము చేయగలుగుతారు?

జవాబు:- ఎప్పుడైతే మీ నడవడిక చాలా రాయల్ గా మరియు గంభీరముగా ఉంటుందో అప్పుడు. శక్తులైన మీ నడవడిక ఆడ నెమలి వలే ఉండాలి. మీ నోటి నుండి ఎల్లప్పుడూ రత్నాలే వెలువడాలి, రాళ్ళు కాదు. రాళ్ళు వేసేవారు పేరును అప్రతిష్ఠపాలు చేస్తారు. ఇక వారి పదవి కూడా భ్రష్టమైపోతుంది. తండ్రికి చెందినవారిగా అయ్యాక ఏ వికర్మలూ జరగకూడదు - ఈ విషయము పట్ల పూర్తి శ్రద్ధ ఉంచాలి.

పాట:- ఆకాశ సింహాసనాన్ని వదిలి రండి... (ఛోడ్ భీ దే ఆకాష్ సింహాసన్...)

ఓం శాంతి. పిల్లలు పాటను విన్నారు. ఓ పరమపిత పరమాత్మా, నిరాకార రూపాన్ని మార్చి సాకారములోకి రండి - అని తలచుకుంటారు. వారు ఏ రూపములోకి మారుతారు. కూర్మ, మత్స్య రూపములోకి మారి రండి అని అయితే అనరు. అలా అనరు. ఇది పాపాత్ముల ప్రపంచము. పావనులుగా తయారుచేయడం కోసం పిలుస్తారు. ఒకవేళ వారు సర్వవ్యాపి అయినట్లయితే మరి ఎవరిని పిలుస్తున్నట్లు? ఇప్పుడు ఈ పాటలైతే రేడియోలో కూడా వస్తూ ఉంటాయి కానీ ఎవరూ అర్థం చేసుకోరు. పిల్లలైన మీరైతే వార్తాపత్రికలు మొదలైనవి చదవరు. చదువుకున్నవారే అయినా వార్తాపత్రికలను చదివే అభిరుచి లేదు. ఇకపోతే గోపులు ఉన్నారు, వారిలో కూడా కొందరికి వార్తాపత్రికల ద్వారా ఏ విధముగా సేవా మార్గాన్ని వెలికి తీయవచ్చు అన్న అభిరుచి ఉంటుంది. బ్రాహ్మణ కుల భూషణులైతే ఎందరో ఉన్నారు, కానీ వారిలో కూడా కోట్లాది మందిలో ఏ ఒక్కరూ - వార్తాపత్రికల్లో చూసి వెంటనే సేవ చేయడం మొదలుపెట్టేవారు వెలువడుతారు. బాబా మాతలను కుడి భుజాలుగా తయారుచేసారు. గోపులు కష్టం మీద నిలబడతారు. ఏ ఒక్కరో యథార్థ రీతిగా శ్రీమతముపై అటెన్షన్ పెడతారు. భ్రష్టాచారము మరియు శ్రేష్ఠాచారము గురించిన పాయింట్ ఒకటి ఉంది. భ్రష్టాచారులు - ఓ భగవంతుడా రండి, వచ్చి శ్రేష్ఠాచారులుగా తయారుచేయండి అని పిలుస్తారు. అందరూ తప్పకుండా భ్రష్టాచారులే. యథా రాజా రాణి, తథా ప్రజా అని అంటారు. యథా రాజా రాణి అనగా గవర్నమెంట్, తథా ప్రజా అనగా ప్రజలు. కావున పిల్లలకు - భారత్ సదా శ్రేష్ఠాచారిగా ఉండేదని, స్వర్గముగా ఉండేదని అర్థం చేయించడం జరిగింది. ఒకవేళ స్వర్గములో కూడా భ్రష్టాచారులు ఉన్నట్లయితే మరి దానిని స్వర్గము అని ఎలా అనగలరు? స్వర్గ స్థాపనను తప్పకుండా తండ్రే చేస్తూ ఉండవచ్చు, వారినే తలచుకుంటారు. భ్రష్టాచారులే పిలుస్తారు, శ్రేష్ఠాచారులు ఎప్పుడూ పిలవరు. భారత్ చాలా శ్రేష్ఠాచారముగా ఉండేది, స్వర్గముగా ఉండేది, ఇప్పుడు నరకముగా ఉంది. మరి నరకములో తప్పకుండా భ్రష్టాచారులే ఉంటారు. శ్రేష్ఠాచారత్వపు ఋజువును చూపించండి. మీరు చిత్రాలను చూపించవచ్చు - తప్పకుండా సత్యయుగములో యథా రాజా రాణి తథా ప్రజా - ఈ లక్ష్మీ-నారాయణులను చూడండి, శ్రేష్ఠాచారులుగా ఉండేవారు కదా. దాని పేరే స్వర్గము. ద్వాపరములో ఇటువంటి శ్రేష్ఠాచారీ రాజు-రాణుల మందిరాలను తయారుచేసి పూజిస్తారు, కావున తప్పకుండా వారు స్వయం భ్రష్టాచారులే. వారు స్వయాన్ని భ్రష్టాచారులు, కామి, క్రోధి, పాపులు అని పిలుచుకుంటారు. మీరు సర్వ గుణ సంపన్నులు... అని అంటారు. భారత్ లో భ్రష్టాచారులు, శ్రేష్ఠాచారుల యొక్క మహిమను చేస్తారు. భ్రష్టాచారులైన రాజుల వద్ద శ్రేష్ఠాచారులైన దేవతల మందిరాలు ఉన్నాయి. మహిమను గానం చేస్తూ ఉంటారు, నమస్కరిస్తూ, వందనం చేస్తూ, పూజ చేస్తూ ఉంటారు. బాబా అర్థం చేయించారు - ధర్మ స్థాపనార్థము పై నుండి ఏ ఆత్మలైతే వస్తారో వారు తప్పకుండా సతోప్రధానులుగా, శ్రేష్ఠాచారులుగా ఉంటారు. ఇది మాయ రాజ్యమే కానీ మొట్టమొదట వచ్చేవారు తప్పకుండా సతోప్రధానముగా ఉంటారు, అందుకే వారి మహిమ జరుగుతుంది. తర్వాత సతో, రజో, తమోలలోకి వస్తారు. దేవతలు కూడా శ్రేష్ఠాచారులుగా ఉండేవారు. ప్రతి ఒక్కరూ సతో, రజో, తమోలలోకి రావలసిందే, భ్రష్టాచారులుగా అవ్వవలసిందే. భ్రష్టాచారాన్ని ఆపు చేసేందుకు పురుషార్థము చేస్తున్న సంస్థలు ఎన్నో ఉన్నాయని వార్తాపత్రికల్లో వస్తుంది. ఇప్పుడు శ్రేష్ఠాచారులైన దేవతల మందిరాలను తయారుచేసి పూజిస్తూ వచ్చారు. మీరే పూజ్యులుగా, శ్రేష్ఠాచారులుగా ఉండేవారు, మళ్ళీ మీరే పూజారులుగా, భ్రష్టాచారులుగా అయ్యారు, అప్పుడు కూర్చుని పూజ్య దేవీ-దేవతల పూజ చేస్తారు. ఇప్పుడు మీరు ఇలా రాయవచ్చు - యథా రాజా రాణి తథా ప్రజా సత్యయుగములో శ్రేష్ఠాచారులుగా ఉండేవారు, నిర్వికారీ ప్రపంచము ఉండేది, ఆ తర్వాత కళలు తగ్గిపోతాయి. భారత్ కిందకు రావలసిందే. ఈ ఆట భారత్ పైనే జరుగుతుంది. అర్ధకల్పం భారత్ శ్రేష్ఠాచారముగా ఉండేది. సదా ఏకరసముగా

కూడా ఉండరు. 16 కళల నుండి 14 కళలలోకి రావలసిందే. మెల్లమెల్లగా కళలు తగ్గిపోతూ ఉంటాయి. తమోప్రధానులుగా అయిపోతారు. తండ్రి అంటారు, ఎప్పుడెప్పుడైతే అతి భ్రష్టాచారము ఏర్పడుతుందో అప్పుడు నేను వస్తాను. పతితులను భ్రష్టాచారులు అని, పావనులను శ్రేష్ఠాచారులు అని అంటారు. ఇది పూర్తిగా అర్థం చేసుకోవలసిన విషయం.

శ్రీమత్ భగవద్ అని అంటారు. శ్రీమతము ఏమి చేస్తుంది? అది శ్రేష్ఠమైన రాజులకే రాజులుగా తయారుచేస్తుంది. ఈ మాయపై విజయాన్ని పొందినట్లయితే మీరు రాజకుమారులు, రాజకుమారీలుగా అవుతారు అని అంటారు. క్రైస్తుకు 3,000 సంవత్సరాల క్రితం భారత్ 16 కళల సంపూర్ణముగా, శ్రేష్ఠాచారముగా ఉండేది అని పోల్చి చెప్పాలి. భారత ఖండము బంగారు పిచ్చుకగా ఉండేది. యథా రాజా రాణి తథా ప్రజా, స్వర్గములో సదా సుఖముగా ఉండేవారు, తర్వాత ఎప్పటి నుండైతే రావణరాజ్యం ప్రారంభమవుతుందో, అప్పటి నుండి భ్రష్టాచారులుగా అవ్వడం మొదలుపెడతారు. మా ఆఫీసర్లలో భ్రష్టాచారము ఉంది అని స్వయమే చెప్తారు. ప్రజల్లో భ్రష్టాచారము ఉంది అని చెప్పడానికి రాజు-రాణి అయితే లేరు. ఇక్కడ ఉన్నది ప్రజలపై ప్రజల రాజ్యము. అందరూ భ్రష్టాచారులుగా ఉన్నారు. మొదట ప్రభుత్వము శ్రేష్ఠాచారముగా అవ్వాలి. దానిని అలా ఎవరు తయారుచేయాలి? ఇప్పుడు పేద కుమార్తెలైన మీరే నంబరువన్ శ్రేష్ఠాచారులుగా అవుతున్నారు. తండ్రి అంటున్నారు, నేను వచ్చి అందరినీ శ్రేష్ఠాచారులుగా తయారుచేస్తాను. డ్రామానుసారంగా ఈ ఆట అంతా తయారుచేయబడింది. మళ్ళీ అదే గీత, చిత్రాలు మొదలైనవి వెలువడతాయి. ఇప్పుడు బెంగాల్ లో కాళి మందిరము ఉంది. కాళీ మాత అంటూ ప్రాణాలను ఇస్తారు. ఇప్పుడు ఇటువంటి కాళీ మాత లేక చండికా దేవి ఎక్కడి నుండి వచ్చారు? పేరు ఎలా ఉందో చూడండి. ఎవరైతే పారిపోతారో వారు ప్రజల్లో చండాలులుగా అవుతారు. కానీ ఎవరైతే ఇక్కడ ఉంటూ వికర్మలు మొదలైనవి చేస్తారో వారు రాయల్ పరివారానికి చండాలులుగా అవుతారు. అయితే చివరిలో వారికి కిరీటము, రాయల్ వస్త్రాలు లభిస్తాయి ఎందుకంటే ఇక్కడ దత్తత తీసుకోబడతారు కదా, అందుకే చండికా దేవికి పూజ జరుగుతుంది.

జ్ఞానమైతే చాలా గుహ్యమైనది, కానీ దానిని ఎవరైనా ధారణ చేయాలి కదా. ఏ విధంగా బ్యారిస్టర్లలో కొందరు లక్షలు సంపాదిస్తే, కొందరికి కోట్లు కూడా చినిగిపోయి ఉంటాయి. అలాగే ఇది అనంతమైన చదువు. తండ్రి ఏదైతే విస్తారముగా అర్థం చేయించారో దానిని సారములోకి తీసుకువచ్చి ఐదు నిమిషాల భాషణను తయారుచేసి వార్తాపత్రికల్లో వేయాలి. హిందూ ధర్మాన్ని ఎవరు స్థాపించారు అన్నది కూడా అడగాలి. ఎవ్వరూ చెప్పలేరు. ఏమీ తెలియదు. శక్తులైన మీ నడవడిక ఆడ నెమలి నడిచినట్లుగా గంభీరముగా ఉండాలి. మీ నోటి నుండి రత్నాలే వెలువడుతూ ఉండాలి, రాళ్ళు కాదు. వారు రాళ్ళే విసురుతారు. మీరు ఎప్పుడూ రాళ్ళు విసరకండి. పేరును అప్రతిష్ఠపాలు చేయకండి, అచ్ఛా.

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

రాత్రి క్లాస్:- ఇక్కడ మంచి మనుష్యులు, చెడు మనుష్యులు ఉన్నారు. సత్యయుగములో ఇటువంటి పదాలు ఉండవు. అక్కడ చెడు ఆత్మ లేక పాపాత్మ అన్న పదాలు ఉండవు. అక్కడ ఉన్నది నిర్వికారీ ప్రపంచము. మేము విశ్వానికి యజమానులుగా ఉండేవారము - అని పిల్లలకు తెలుసు. ఈ భారత్ ఏదైతే దేవీ-దేవతల రాజ్య స్థానముగా ఉండేదో, అది ఇప్పుడు పాతగా ఉంది. ఇది సంగమయుగము అని మనుష్యులకు తెలియదు. ఇప్పుడు ఇక్కడి నుండి లంగర్ ఎత్తివేయబడింది. మనం ఈ ప్రపంచం నుండి అతీతముగా వెళ్ళిపోతాము. నావికుడు ఉన్నారు కదా. వారు నావను ఆవలి తీరానికి తీసుకువెళ్తారు. పిల్లల బుద్ధిలో - మేము ఎన్నో ఎదురుదెబ్బలు తిన్నాము అని ఉంది. భక్తులకు - మేము ఎదురుదెబ్బలు తింటున్నాము అని తెలియదు. వారు దూర-దూరాలకు వెళ్తారు. పిల్లలైన మీరు కేవలం స్మృతి చేయాలి. మేము స్మృతి చేస్తూ అలసిపోతున్నాము అన్నట్లు ఉండకూడదు. కానీ మాయ విఘ్నాలను కలిగిస్తుంది. ఆత్మయే పరమాత్మకు ప్రేయసిగా అవుతుంది - ఇది ఎవరికీ తెలియదు. పరమాత్మ ప్రియుడు. పిల్లల్లో కూడా కొందరు ఎంతో ప్రేమించే ప్రేయసులుగా ఉన్నారు, వారు ప్రియుడిని స్మృతి చేస్తారు. మేము నిరంతరమూ స్మృతి చేస్తూ ఉండాలి - అని పురుషార్థం చేయాలి. 'స్మరణ' అన్న పదము కూడా భక్తి మార్గానికి చెందినది. మనం తండ్రిని స్మృతి చేస్తాము. స్మృతి అన్నది ప్రవృత్తి మార్గానికి సంబంధించిన పదము. ఇది చాలా మధురమైనది కూడా. మేము మర్చిపోతున్నాము అని అంటారు. అరే, పిల్లలు తాము తండ్రిని మర్చిపోతున్నాము అని అనగలరా. స్మృతి అనేది చాలా మంచిది. మీతో మీరు మాట్లాడుకోవాలి. మీరు మాత, పితల సమ్ముఖముగా కూర్చున్నారు. మీకు సంతోషము కూడా ఉండాలి. నీవే తల్లివి, తండ్రివి... అని వారి గురించే అనేవారు. తప్పకుండా మనం వారసత్వాన్ని

పొందుతున్నాము. స్మృతి విషయంలోనే శ్రమ ఉంది. మీకు ఎంతో సంపాదన కలుగుతుంది, చాలా పెద్ద ప్రాప్తి ఉంది. కేవలం మౌనంగా ఉంటూ స్మృతి చేయాలి. అచ్ఛా!

2. సంగమయుగము ఎప్పుడు ఉంటుంది అన్న విషయము బ్రాహ్మణ పిల్లలైన మీకు తప్ప మరెవ్వరికీ తెలియదు. కల్పములోని ఈ సంగమయుగపు మహిమ ఎంతో ఉంది. తండ్రి వచ్చి రాజయోగాన్ని నేర్పిస్తారు. సత్యయుగము కొరకైతే తప్పకుండా సంగమయుగమే వస్తుంది. ఉన్నది కూడా మనుష్యులే. వారిలో కొందరు కనిష్టంగా, కొందరు ఉత్తమంగా ఉంటారు. వారి ఎదురుగా మహిమ చేస్తారు - మీరు పురుషోత్తములు, మేము కనిష్టులము అని. నేను అలాంటివాడిని, ఇలాంటివాడిని అని మీకు మీరే చెప్పుకుంటారు.

ఇప్పుడు ఈ పురుషోత్తమ సంగమయుగము గురించి బ్రాహ్మణులైన మీకు తప్ప ఇంకెవ్వరికీ తెలియదు. దీని గురించి మనుష్యులకు తెలిసేలా ఎలా అడ్వర్టైజ్ చెయ్యాలి. సంగమయుగములో భగవంతుడే వచ్చి రాజయోగాన్ని నేర్పిస్తారు. మేము రాజయోగాన్ని నేర్చుకుంటున్నాము అని మీకు తెలుసు. ఇప్పుడు మనుష్యులకు తెలిసేలా ఎటువంటి యుక్తులను రచించాలి. కానీ నెమ్మది, నెమ్మదిగా తెలుస్తుంది. ఇప్పుడింకా సమయం ఉంది. ఎంతో గడిచిపోయింది, కొద్దిగానే మిగిలి ఉంది... మనుష్యులు త్వరగా పురుషార్థము చేయాలి అని మనము అంటాము. లేదంటే జ్ఞానం క్షణములో లభిస్తుంది, తద్వారా మీరు అదే సమయములో క్షణములో జీవన్ముక్తిని పొందుతారు. కానీ మీ తలపై అర్ధకల్పపు పాపాలు ఉన్నాయి, అవి క్షణములో ఏమైనా పోతాయా. దానికి సమయము పడుతుంది. ఇప్పుడింకా సమయము ఉంది, ఇప్పుడు మేము బ్రహ్మాకుమారీల వద్దకు ఎందుకు వెళ్ళాలి - అని మనుష్యులు భావిస్తారు. భాగ్యములో లేకపోతే లిటరేచర్ నుండి కూడా తప్పే అర్థం చేసుకుంటారు. ఇది పురుషోత్తములుగా తయారయ్యే యుగము అని మీరు భావిస్తారు. వజ్రతుల్యమైనది అని గాయనము ఉంది కదా. తర్వాత తక్కువైపోతుంది. బంగారు యుగము, వెండి యుగము. ఈ సంగమయుగము వజ్రతుల్యమైన యుగము. సత్యయుగము బంగారు యుగము. స్వర్గము కంటే కూడా ఈ సంగమము చాలా మంచిది, వజ్ర సమానమైన జన్మ అని మీకు తెలుసు. అమరలోకానికి గాయనము ఉంది. తర్వాత తక్కువైపోతూ ఉంటుంది. కనుక పురుషోత్తమ సంగమయుగము వజ్రతుల్యమైనది అని, సత్యయుగము బంగారు యుగము అని, త్రేతా వెండి యుగము... అని కూడా రాయవచ్చు. సంగమములోనే మనము మనుష్యుల నుండి దేవతలుగా అవుతాము అని కూడా మీరు అర్థం చేయించవచ్చు. 8 రత్నాల ఉంగరాన్ని తయారుచేసినప్పుడు మధ్యలో వజ్రాన్ని పెడతారు. సంగమయుగము యొక్క షో జరుగుతుంది. సంగమయుగము ఉన్నదే వజ్ర సమానముగా. సంగమయుగానికి వజ్ర సమానమైన విలువ ఉంది. యోగము మొదలైనవి నేర్పిస్తారు, దీనిని స్పిరిచ్యువల్ యోగము అని అంటారు. కానీ స్పిరిచ్యువల్ అయితే తండ్రే. ఆత్మిక తండ్రి మరియు ఆత్మిక జ్ఞానం సంగమయుగములోనే లభిస్తాయి. ఏ మనుష్యుల్లోనైతే దేహ-అహంకారము ఉందో, వారు అంత త్వరగా ఎలా ఒప్పుకుంటారు. పేదవారు మొదలైనవారికి అర్థం చేయించడం జరుగుతుంది. కావున ఇలా కూడా రాయాలి - సంగమయుగ్ ఈజ్ డైమండ్, దాని ఆయుష్షు ఇంత. సత్యయుగము బంగారు యుగము, దాని ఆయుష్షు ఇంత. శాస్త్రాలలో కూడా స్వస్తికను చూపిస్తారు. మరి పిల్లలైన మీకు కూడా ఇది గుర్తు ఉన్నట్లయితే ఎంత సంతోషము ఉండాలి. విద్యార్థులకు సంతోషము ఉంటుంది కదా. స్టూడెంట్ లైఫ్ ఈజ్ ద బెస్ట్ లైఫ్ (విద్యార్థి జీవితము అత్యుత్తమ జీవితము). ఇది సంపాదనకు ఆధారము. ఇది మనుష్యుల నుండి దేవతలుగా అయ్యే పాఠశాల. దేవతలైతే విశ్వానికి యజమానులుగా ఉండేవారు. ఇది కూడా మీకు తెలుసు. కనుక అపారమైన సంతోషము ఉండాలి. అందుకే, అతీంద్రియ సుఖము గురించి గోపీ వల్లభుని గోప-గోపికలను అడగండి అన్న గాయనము ఉంది. టీచరు అంతిమము వరకు చదివిస్తారు కనుక వారిని అంతిమము వరకు గుర్తు చెయ్యాలి. భగవంతుడు చదివిస్తారు, అంతేకాక భగవంతుడు తమతో పాటు తీసుకువెళ్తారు కూడా. లిబరేటర్, గైడ్, దుఃఖాల నుండి విడిపించండి అని పిలుస్తారు కూడా. సత్యయుగములో దుఃఖము ఉండదు. విశ్వములో శాంతి ఉండాలి అని అంటారు. చెప్పండి, అలా ఇంతకుముందు ఎప్పుడు ఉండేది? అది ఏ యుగము? ఇది ఎవరికీ తెలియదు. రామరాజ్యం సత్యయుగము, రావణరాజ్యం కలియుగము. ఇదైతే తెలుసు కదా. పిల్లలు అనుభవాన్ని వినిపించాలి. మనసులోని మాటలను ఏమని వినిపించాలి! అనంతమైన రాజ్యాధికారాన్ని ఇచ్చే అనంతమైన తండ్రి లభించారు, ఇంకే అనుభవాన్ని వినిపించాలి! వేరే విషయమేమీ లేదు. ఇలాంటి సంతోషము వేరే ఏదీ ఉండదు. వాస్తవానికి ఎప్పుడూ ఎవరిపైనా అలిగి ఇంట్లో కూర్చుండిపోకూడదు. ఇలా చేస్తే తమ అదృష్టంపై అలిగినట్లు. చదువుపై అలిగితే ఏం నేర్చుకుంటారు! తండ్రి బ్రహ్మా ద్వారానే చదివించాల్సి ఉంటుంది. కనుక ఎప్పుడూ ఒకరిపై ఒకరు అలగకూడదు. ఇది మాయ. యజ్ఞములో అసురుల విఘ్నాలైతే

కలుగుతాయి కదా. అచ్ఛా!

మధురాతి-మధురమైన ఆత్మిక పిల్లలకు ఆత్మిక బాప్ మరియు దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ నైట్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. శ్రీమతముపై శ్రేష్ఠాచారులుగా అయి శ్రేష్ఠాచారులుగా తయారుచేసే సేవను చేయాలి. పేరును అప్రతిష్ఠపాలు చేసే ఏ నడవడికను నడవకూడదు. నోటి నుండి సదా రత్నాలే వెలువడాలి, రాళ్ళు కాదు.

2. అనంతమైన గుహ్యమైన చదువును విస్తారముగా వింటూ దానిని సారములో ఇముడ్చుకొని ఇతరుల సేవను చేయాలి. శ్రీమతముపై పూర్తి అటెన్షన్ పెట్టాలి.

వరదానము:- తమ కర్మ మరియు స్థితి ద్వారా బ్రహ్మాబాబాను స్పష్టంగా చూపించే మాస్టర్ బ్రహ్మా భవ

''మొదట మీరు'' అనేది బ్రహ్మాబాబా యొక్క నిజ సంస్కారముగా ఉండేది. ఏ స్థానములో అయినా మొదట పిల్లలు అనేవారు, ప్రతి విషయములోనూ తమ కన్నా పిల్లలను ముందు ఉంచారు. కానీ కేవలము అలా అనటం వరకే కాదు, శుభచింతక భావనతో అలా చేసారు. వారు చేసినా అది తండ్రి సేవే, నేను చేసినా అది తండ్రి సేవే. నేను ముందుకు వెళ్ళాలి, అలా కాదు. ఇతరులను ముందుకు తీసుకువెళ్తూ ముందుకు వెళ్ళండి. ఎప్పుడైతే ఈ భావన ప్రతి ఒక్కరిలోకీ వస్తుందో, అప్పుడే మాస్టర్ బ్రహ్మా అని అంటారు. అప్పుడు ఇక ఎవ్వరూ మేము బ్రహ్మాబాబాను చూడలేదు అని అనరు. మీ కర్మ, మీ స్థితి బ్రహ్మాబాబాను స్పష్టముగా చూపించాలి.

స్లోగన్:- ఏకాగ్రత యొక్క దృఢ సంకల్పము ద్వారా సాగరము లోతుల్లోకి వెళ్ళినట్లయితే అనుభవాలనే వజ్రాలు, ముత్యాలు ప్రాప్తిస్తాయి.